జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
బుధవారం, మే 6, 2026 పేజీలు: 6

## గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా
# చర్యలు చేపట్టాలి

- అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి
- దేవరకద్ర నియోజకవర్గ సమీక్షలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశాలు



**మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):** వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించిన సమస్యలపై సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, మండల, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తులు చేపట్టి తాగునీటి సరఫరా నిరంతరాయంగా అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సి.సి రోడ్లు, డ్రైనేజీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అన్నారు. అధికారులు ప్రజల సమస్యలపై వెంటనే స్పందించాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను మండల, జిల్లా స్థాయికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సర్పంచులకు సూచించారు.

## ప్రత్యామ్నాయ పంటలపై
# దృష్టి సారించాలి

-ఆయిల్‌ఫామ్ సాగు విస్తీర్ణం పెంచాలి -జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక



**నారాయణపేట ప్రతినిధి మే 05 ప్రజా జ్యోతి** జిల్లాలోని రైతులు ప్రత్యామ్నాయ పంటల పై దృష్టి సారించేలా అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఇస్తున్న సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధ్వర్యంలో రైతు వారం (మే 4 నుంచి 9 వరకు) ఉద్యాన పంటల సాగు - ఆయిల్ ఫామ్ సాగు విస్తీర్ణం పెంపుదల పై

## నర్సింగ్ విద్యార్థులు సేవాభావంతో రోగులకు
# సేవలందించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల మే 05(ప్రజా జ్యోతి ప్రతినిధి)** నాలుగేళ్ల పాటు బీఎస్సీ నర్సింగ్ కోర్సును పూర్తిచేసిన విద్యార్థులు ఉద్యోగాల్లో చేరిన తరువాత సేవాభావం,సహానుభూతి, మానవత్వంతో రోగులకు సేవలందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.మంగళవారం గద్వాలలోని అనంత ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో

## ఉన్నత అధికారులు.. విధుల పట్ల
# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు!

- సమయపాలన పాటించని అధికారులపై... షోకాజ్.. నోటీసు జారీ
- నాగర్ కర్నూల్ ట్రెజరీ కార్యాలయంలో ఆకస్మిక తనఖీ
- ఉన్నత అధికారులు బాధ్యతారహితంగా విధులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



నాగర్ కర్నూల్ మే 5 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లా కలెక్టరేట్ లోని సమీకృత కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న, ఉన్నత అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే, షో కాజ్ నోటీసులు జారీ చేస్తామని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనఖీ నిర్వహించారు. తనఖీ లో భాగంగా ఉదయం పదిన్నర గంటల వరకు సిబ్బంది పూర్తిస్థాయిలో హాజరు కాకపోవడం, అవడం ద్వారా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలే ముందుగా వచ్చి ఎదురుచూడాల్సిన పరిస్థితి దాపురించిందని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కార్యాలయాలకి సమయానికి హాజరుకాని సిబ్బంది పై వెంటనే షో కాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయ పై ప్రజల విశ్వసనీయత దెబ్బతీయకుండా ప్రతి ఉద్యోగి తమ విధుల పట్ల బాధ్యతాయుతంగా తమ విధులను

## గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా

# చర్యలు చేపట్టాలి

గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, డ్రైనేజ్ వంటి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలని పేర్కొన్నారు. వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు, అభివృద్ధి పనులకు సి.సి రోడ్లు, డ్రైనేజీలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, మొదటి దశలో నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈనెల 7న గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.

సమన్వయంతో సమస్యల పరిష్కారం : కలెక్టర్

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. తాగునీరు, డ్రైనేజ్, సి.సి రోడ్లు, పాఠశాల ప్రహరీ గోడలు, అంగన్‌వాడీ భవనాలు వంటి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సమర్థంగా వినియోగించి తాగునీరు, డ్రైనేజ్ వంటి అత్యవసర పనులు చేపట్టాలని సూచించారు. మిషన్ భగీరథ, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేసి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

సర్పంచుల వినతులు

సర్పంచులు గ్రామాల్లో తాగునీటి కొరత, పైప్‌లైన్ సమస్యలు, పాత బోర్ల మరమ్మత్తులు, కొత్త ఓవర్ హెడ్ ట్యాంకుల అవసరం వంటి అంశాలను ప్రస్తావించారు. కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరా సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ ఆస్తి పన్ను తగ్గించాలని కోరగా, జానంపేట సర్పంచ్ బొక్కల ఫ్యాక్టరీ నుంచి వస్తున్న దుర్గంధంపై ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ హరిప్రియ, ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

## నర్సింగ్ విద్యార్థులు సేవాభావంతో రోగులకు సేవలందించాలి

ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో జ్యోతి ప్రజ్వలన చేసి,ఈ నెల 12న జరుపుకునే అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తొలి నర్స్ ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లాలో మొదటి బ్యాచ్‌గా నర్సింగ్ విద్యార్థులు చదువు పూర్తిచేసి బయటకు రావడం ఆనందంగా ఉందన్నారు.మొత్తం 87 మంది విద్యార్థులు కోర్సును పూర్తిచేస్తుండటంతో వారికి తోడ్పడిన తల్లిదండ్రులు,అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు తమ కృషితో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఆసుపత్రుల్లో మాత్రమే కాకుండా దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు,వృద్ధులు,చిన్నారులకు వారి ఇళ్ల వద్ద కూడా సేవలందించేందుకు నర్సులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు. కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని,రోగుల మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని సేవలందిస్తే మంచి గుర్తింపు పొందవచ్చున్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతున్నప్పటికీ నర్సింగ్ రంగానికి ఎలాంటి లోటు ఉండదని,దేశ విదేశాల్లో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,గద్వాలలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన సముదాయాన్ని త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు.జోగులాంబ గద్వాల జిల్లాలో చదివిన విద్యార్థులు కేరళ నర్సులను మించిన సేవలు అందించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తాను యాజమాన్యాలను కోరినట్లు చెప్పారు.ప్రభుత్వ,ప్రైవేట్ రంగాల్లో వచ్చిన అవకాశాలను వినియోగించుకుని జిల్లాకు పేరు తీసుకురావాలని సూచించారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులకు బహుమతులు,జ్ఞాపికలను అందజేశారు.విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ,వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీదేవి,ఏవో శ్రీధర్ రెడ్డి,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే

మహబూబ్ నగర్ మే 5 (ప్రజాజ్యోతి):
అంగన్వాడి సేవల్లో పారదర్శకతకు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టు- బడి ఉన్నామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు . మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని 334 మంది అంగన్వాడి టీ-చర్లకు స్థానిక అంబేద్కర్ కళాభవన్ లో స్మార్ట్ ఫోన్లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి తాను ప్రత్యేక చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నియోజకవర్గంలో మొత్తం 334 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని, వాటిలో కొన్ని కేంద్రాలకు భవనాల కొరతతో పాటు- ఇతర సమస్యలు ఉన్నాయని తెలిపారు. ఆ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంగన్వాడి సిబ్బంది తమ కేంద్రాలకు సంబంధించిన ఏ సమస్యలైనా నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చి తెలియజేయాలని, జూన్ నెల నుంచి వాటి పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు- ఆయన చెప్పారు. గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో మరియు ఎస్వీఎస్ ఆసుపత్రిలో ఉచితంగా ప్రసవం చేసుకోవచ్చని, ప్రసవానంతరం వారికి అవసరమైన యెన్నం హెల్త్ కిట్లు- అందజేస్తున్నామని ఆయన తెలిపారు. ఇప్పటివరకు దాదాపు 1000 యెన్నం హెల్త్ కిట్లు- పంపిణీ చేసినట్లు- వెల్లడించారు. ఈ విషయాన్ని అంగన్వాడి టీ-చర్లు, ఆశా వర్కర్లు గ్రామస్థులకు తెలియజేయాలని సూచిం చారు.పేద, బలహీన వర్గాల ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి అధిక ఖర్చు పెట్టకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే నాణ్యమైన వైద్యం పొందాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, బస్తీలలో నివసించే ప్రజలకు ఈ సమాచారం చేరవేయాలని కోరారు. అంగన్వాడి సిబ్బందికి అందజేసిన స్మార్ట్ ఫోన్ల ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చే యాప్ ద్వారా పిల్లల హాజరు, వివరాలు రియల్ -టైమ్‌లో నమోదు కావడంతో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, డిప్యూటీ- మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రత్యామ్నాయ పంటలపై

## దృష్టి సారించాలి



ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కొంతమంది రైతులు పండించిన కూరగాయలు, పండ్లు, ఆయిల్ ఫామ్ గింజలు, వ్యవసాయానికి ఉపయోగించే వివిధ రకాల యంత్రాల ప్రదర్శన ను. ఆమె తిలకించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ లో అన్ని శాఖల కార్యకలాపాలను రీ ఫ్రెష్ చేసుకోవాలని తెలిపారు. ఖమ్మం లో రైతులు ఎక్కువగా ఆయిల్ ఫామ్ తోటలను చేస్తారని, తాను అక్కడ విధులు నిర్వహించానని చెప్పారు. మన జిల్లా లో అసక్తి గల రైతులను ఖమ్మం తీసుకువెళ్ళి ఆయిల్ ఫామ్ సాగు ను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేయించాలని తెలిపారు. ఆయిల్ ఫామ్, ఇతర పంటలను చిన్న సన్న కారు రైతులు కూడా పండించాలని ఆమె కోరారు. ప్రస్తుతం జిల్లాలో 206 ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటల సాగు చేస్తున్నారని, 10 వేల ఎకరాల్లో సాగు చేస్తే మన జిల్లాలోనే ఫ్యాక్టరీ పెట్టాలని ప్రభుత్వాన్ని కోరడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల, మార్కెట్ కమిటీ చైర్మన్ సదా శివారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి సాయి బాబా, డీ ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జయ చంద్రమోహన్, మండల స్థాయి ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### ఉన్నత అధికారులు.. విధుల పట్ల

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు!

నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షనర్లు మరియు ఇతర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఉన్నత అధికారులకు కలెక్టర్ ప్రశ్నించారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న ఫైళ్లను వేగవంతంగా పరిష్కరించి ప్రజలకు త్వర తగతిన సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు

## రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**నాగర్ కర్నూల్ మే 5 (ప్రజాజ్యోతి):**
99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లో వైభవ్ గార్డెన్స్ లో నిర్వహించిన “”ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక” కార్యక్రమం నిర్వహించారు “”ఉద్యాన పంటల సాగు - ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపుదల - ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం” పై అవగాహన సమావేశం నిర్వహించారుఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఆదాయం పెంచే దిశగా పామ్ ఆయిల్ సాగును ప్రోత్సహిస్తోందని తెలిపారు. పామ్ ఆయిల్ పంట ద్వారా రైతులకు స్థిరమైన ఆదాయం వస్తుందని అన్నారు.అలాగే, నీటి సంరక్షణతో పాటు- అధిక దిగుబడులు సాధించేందుకు డ్రిప్ మరియు స్పింక్లర్ పద్ధతులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో రైతులకు డ్రిప్, స్పింక్లర్ సదుపాయాలు అందజేసి, ఆధునిక వ్యవసాయానికి మార్గం సుగమం చేశామని తెలిపారు.రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి రైతు కుటు-ంబం ఆర్థికంగా బలపడే వరకు తమ కృషి ఆగదని గట్టిగా చెప్పారు. ముఖ్యంగా ఉద్యాన పంటల సాగు మరియు ఆయిల్ పామ్ పంటల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు- ప్రత్యామ్నాయ పంటలను కూడా చేపట్టాలని సూచించారు

# వరి కొనుగోలు కేంద్రల దగ్గర సరిపడా కాటల్ నిర్వహించాలి

### రైతులకు నాణ్యతతో కూడుకున్న గోనెసంచులు ఇవ్వాలి

### సిపిఎం డిమాండ్





**నారాయణపేట ప్రతినిధి మే 05 ప్రజా జ్యోతి**

వరి కొనుగోలు కేంద్రాలకు నాణ్యత కలిగిన గోనె సంచులు లేకపోవడం వలన రైతులు అనేక అవస్థలు పడుతున్నారు కొనుగోలు కేంద్రాలను తమ గుప్పిట్లో ఉంచుకొని రైతును నిలువు దోపిడీ చేస్తున్నారని సిపిఎం నారాయణపేట జిల్లా నాయకులు కే. కాశప్ప, జి. దస్తప్ప, నరహరి మండల నాయకులు జి మల్లేష్ విమర్శించారు . మంగళవారం రోజు నారాయణపేట మండలం అప్పక్ పల్లి మరియు అప్పిరెడ్డి పల్లి గ్రామాల దగ్గరకు వరి కొనుగోలు కేంద్రమును సందర్శించి పరిశీలించారు. రైతులతో నిర్వాహకులతో మాట్లాడారు ఈ సందర్భంగా రైతులు పడుతున్న బాధలను సిపిఎం దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.40 కేజీల బస్తా నుంచి మూడు నుండి నాలుగు కిలోల తరుగు తీస్తున్నారని అన్నారు.కొనుగోలు కేంద్రం కు దాన్యం తెచ్చిన రైతు వారం రోజులు పడిగాపులు కాయాల్సిన దుస్థితి అని అన్నారు. నిబంధనల ప్రకారం ఖాళీ బస్తా బరువుకు 600 గ్రాములు తరుగు తీయాల్సిన నిర్వాహకులు కొనుగోలు కేంద్రం వద్ద కిలో నర ,రైస్ మిల్ తమ దగ్గర తూకం చేస్తూ మరో కీలో నర 100 బస్తాలకు మరో 40 కేజీల బస్తాలు అదనంగా తీసుకుంటున్నారని మొత్తం మూడు కిలోల చొప్పున ధాన్యమును తీసుకుంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న నిర్వాకులతో రైస్ మిల్ యజమానులు కుమ్మకై రైతులను నిలువు దోపిడీ చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత సంవత్సరంలో లేవీ బకాయి పడ్డ రైస్ మిల్లు యజమానులపై నేటికీ చర్య తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం కదలాలని అరుగాలం కష్టపడ్డ రైతు దగపడకుండా చూడాలని కోరారు. తూకం అయిన తర్వాత కూడా మూడు నాలుగు రోజులు లారీలు లేక అక్కడే ఉంచడం జరుగుతుంది అనుకోని పరిస్థితులలో వర్షాలు పడితే రైతులు చాలా నష్టపోతారు అదేవిధంగా లారీలకు ఎక్కించడానికి అమాలి ఒక్క బస్తకు 13 రూపాయలు రైతుల దగ్గర వసూలు చేస్తున్నారు కొనుగోలు కేంద్రాల దగ్గర కంట రిపేర్ అయితే వాటికి రైతులు డబ్బులు భరించి బాగా చేసుకుంటున్నారు కొనుగోలు కేంద్రాల దగ్గర వడ్లు ఆరబెట్టుకోవడానికి స్థలం లేక రహదారి రోడ్డు పైన ఆరపెట్టుకుంటున్నారు అక్కడ ఏదైనా ఎదురు, ఎదురుగావెహికిల్ వస్తే వెళ్లడానికి కూడా దారి లేని పరిస్థితి ఉంది తక్షణమే ప్రభుత్వం వీటన్నిటి పైన ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని రైతులకు న్యాయం కల్పించే విధంగా ఉండాలని కోరడం జరిగింది. లేని యెడల సిపిఎం ఆధ్వర్యంలో భారీ ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

**నారాయణపేట ప్రతినిధి మే 05 ప్రజా జ్యోతి**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అమృత్ పథకం ద్వారా మంచినీటి సరఫరా కోసం నారాయణపేట మున్సిపాలిటీకి 27కోట్ల 66లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి పైపులైన్లు వేయడంతో పాటు కొత్త వాటర్ ట్యాంక్ ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఈరోజు 17వ వార్డు పరిధిలో చెర్మెన్,వైస్ చెర్మెన్,వార్డు కౌన్సిలర్ లతో కలసి పూజలు నిర్వహించి కొత్త పైపులైన్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీకి ఇంత పెద్దయెత్తున నిధులు మంజూరు చేసినందుకు ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ గారికి పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.నరేంద్రమోదీ గారి సుపరిపాలనల వల్ల దేశంలో అభివృద్ధి పరుగులు పెడుతోంది అన్నారు.తాజాగా వచ్చిన 5రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు నరేంద్రమోదీ గారి సబకా సాత్,సబకా వికాస్,సబకా విస్వాస్,అనే నినాదాన్ని నిజం చేశాయని దేశంలో కుటుంబ పాలనకు కాలం చెల్లింది అన్నారు.కేంద్ర నాయకత్వం తెలంగాణపై ప్రత్యేక దృష్టి పెట్టింది అని తెలిపారు.తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఈనెల 10న తెలంగాణ పర్యటనకు



వస్తున్న నరేంద్రమోదీ గారి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చెర్ పర్సన్ శ్రీమతి కొండా శ్వేతా,వైస్ చెర్ పర్సన్ శ్రీమతి మంజుల, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,వార్డు కౌన్సిలర్ శ్రీమతి కల్పన,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చెర్మెన్ నందు నామాజి,పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్, జి ఆ ర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా జనగణన చేయాలి

**- ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్**

**-మే 11 నుంచి ఇండ్ల లెక్కింపు ప్రారంభం**

**-ఇంటింటి గణనకు ఉపాధ్యాయులు సిద్ధం**

**చిన్నంబావి ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని పెద్దదగడ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో గత మూడు రోజులుగా నిర్వహించిన జనాభా గణన (సెంసస్) సర్వే శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగిసింది. మొదటి విడతలో భాగంగా నిర్వహించిన ఈ శిక్షణలో ఉపాధ్యాయులు పాల్గొని గణన విధానాలపై సమగ్ర అవగాహన పొందారు. ముగింపు కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ మాట్లాడుతూ, వేసవి కాలంలో సమయానుసారంగా ఇంటింటికీ వెళ్లి జనాభా గణనను కచ్చితంగా నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించి, గ్రామాల్లోని ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. సేకరించిన గణాంకాలను ప్రభుత్వానికి సమగ్రంగా నివేదించడంతో పాటు మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.శిక్షణలో భాగంగా నిర్వహించిన క్షేత్ర పర్యటనలో దగడ గ్రామానికి చెందిన జుర్రు శ్రీను,వెంకట రామయ్య చారి గారి ఇళ్లలో ప్రాయోగిక గణన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్‌తో పాటు గ్రామ సర్పంచ్ ఉడతల భాస్కర్, ఉప సర్పంచ్ రమేష్ సమక్షంలో ఎన్యూమరేటర్లు డి. బాలరాజు, రాఘవేంద్ర, కే. శివశంకర్, యూ. గణేష్, అనుకలి శివరాముడు గణన ప్రక్రియను నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు తెలియజేస్తూ, మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడే జనగణన తొలి దశ (స్టేజ్-1)లో ఇండ్ల లెక్కింపు ప్రారంభం కానుందని వెల్లడించారు. ప్రజల సహకారంతో ఖచ్చితమైన గణాంకాల సేకరణ ద్వారా అభివృద్ధి ప్రణాళికలకు బలమైన పునాది సిద్ధమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# త్రాగునీటి సరఫరా తాత్కాలిక నిలిపివేత

### ప్రజలకు ముందస్తు సమాచారం

**గద్వాల మే 05(ప్రజా జ్యోతి):**

గద్వాల జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, రేవులపల్లి ధరూర్ మండలంలోని నీటి శుద్ధి కర్మాగారంలో మరమ్మతులు,శుద్ధి పనులు నిర్వహించబడనున్నాయి.ఈ పనులు 05-05-2026 నుండి 06-05-2026 రాత్రి వరకు కొనసాగనున్నాయి.ఈ కారణంగా సూచించిన కాలంలో శుద్ధి చేసిన తాగునీటి సరఫరా నిలిపివేయబడుతుంది.కావున ప్రజలు ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు సూచించారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రవిచంద్ర కుమార్ రెడ్డి కోరారు

# గద్వాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలని బీజేపీ నేతల వినతి



**గద్వాల మే 05(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో గద్వాల పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ పట్టణ కౌన్సిలర్లు,నాయకులు అదనపు కలెక్టర్ నర్సింగరావుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ,గత మూడు సంవత్సరాలుగా పట్టణంలో తీవ్ర తాగునీటి సమస్య కొనసాగుతోందన్నారు.ఈ సమస్యను రెండు సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో ప్రస్తావించినప్పటికీ ఇప్పటివరకు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు,మిషన్ భగీరథ అధికారులు పరస్పరం బాధ్యతలు మోపుకుంటూ సమస్యను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు.అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కావున వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, కౌన్సిలర్లు కుమ్మరి శీను,శాలన్న,చంద్రశేఖర్,మాజీ కౌన్సిలర్లు త్యాగరాజు,బండల పాండు తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్‌గా శేషంపల్లి తిమ్మారెడ్డి బాధ్యతల స్వీకరణ

**మల్దకల్ మే 05(ప్రజా జ్యోతి):**

తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో చైర్మన్‌ల నియామకాలకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో మల్దకల్ మండల సింగిల్ విండో అధ్యక్షుడు శేషంపల్లి తిమ్మారెడ్డి మంగళవారం సింగిల్ విండో చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయంలో కార్యదర్శి చేతుల మీదుగా ఆయన చైర్మన్‌గా ధ్రువపత్రాన్ని అందుకున్నారు.ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తిమ్మారెడ్డి తెలిపారు.



# మే లో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు డ్రైవ్

**విస్తృతంగా పాల్గొనాలి:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**గద్వాల మే 05(ప్రజా జ్యోతి):**
జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేయడానికి మే 2026లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావును ఉపాధ్యక్షుడు,ప్రత్యేక అధికారిగా నియమించగా,డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వేణుగోపాల్,జిల్లా ఉపాధి కల్పన అధికారి చరణ్ దీప్‌లను నోడల్ అధికారులుగా నియమించినట్లు వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ శాఖ ఆధ్వర్యంలో మే1నుంచి 31వరకు జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.సభ్యత్వ నమోదు సులభతరం చేసేందుకు కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు.అవసరాన్ని బట్టి తాత్కాలిక డేటా ఎంట్రీ ఆపరేటర్లను నియమిస్తామని చెప్పారు.ప్రజలు,స్వచ్ఛంద సంస్థలు,విద్యాసంస్థలు చురుకుగా పాల్గొని రెడ్ క్రాస్ సేవలకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.రెడ్ క్రాస్ సంస్థ యుద్ధాలు,ప్రకృతి విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో జాతి,మత,వర్ణ భేదాలు లేకుండా బాధితులకు సేవలు అందిస్తుందని తెలిపారు.ఆరోగ్య పరిరక్షణ,వ్యాధి నివారణ,విపత్తు సిద్ధత వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవలందిస్తోందన్నారు.సభ్యత్వ రుసుములు పేట్రన్‌కు రూ.25,000,వైస్ పేట్రన్‌కు రూ.12,000,లైఫ్ మెంబర్‌కు రూ.1,000,సంస్థాగత సభ్యత్వం సంవత్సరానికి రూ.5,000గా నిర్ణయించినట్లు తెలిపారు.రెడ్ క్రాస్‌కు ఇచ్చే విరాళాలకు 80జి కింద పన్ను మినహాయింపు ఉంటుందని పేర్కొన్నారు.ఈ మానవతా సేవలో భాగంగా ప్రజలు విరాళాలు ఇవ్వడం,సభ్యత్వం పొందడం లేదా స్వచ్ఛంద సేవకులుగా పాల్గొనవచ్చని కలెక్టర్ సూచించారు.

# కార్ల్ మార్క్స్ 208వ జయంతి సందర్భంగా నివాళులు



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 5:**
కార్ల్ మార్క్స్ 208వ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మార్క్స్ శాస్త్రీయ సామ్యవాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించి ప్రపంచ కార్మిక ఉద్యమాలకు దిశానిర్దేశం చేశారని తెలిపారు.పెట్టుబడిదారీ విధానాన్ని విమర్శిస్తూ కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో దాస్ కాపిటల్ వంటి గ్రంథాల ద్వారా వర్గపోరాటాల ప్రాముఖ్యతను వివరించారని పేర్కొన్నారు.కార్మిక వర్గ విముక్తి కోసం కమ్యూనిజం అవసరమని ఆయన నమ్మినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర ప్రభాకర్, పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు సుభాన్,పీవైఎల్ జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య,సామాజిక ఉద్యమకారులు డాక్టర్ ప్రేమ్ కుమార్,నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణోదయ రామారావు ఆశయ సాధన కోసం కృషి చేస్తాం

**-7వ స్మారక దినం సందర్భంగా నివాళులు**

**- ప్రజా కళల ద్వారా సామాజిక మార్పు సాధనపై పిలుపు**



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 5:**
అరుణోదయ రామారావు అమరత్వ స్ఫూర్తితో సామాజిక మార్పు కోసం ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకులు జమ్మిచేడు కార్తీక్ తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో రామారావు 7వ స్మారక దినం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు జమ్మిచేడు కార్తీక్ మాట్లాడుతూ, ప్రజల కష్టాల నుంచి పుట్టిన ప్రజా కళలు శ్రమ దోపిడీ లేని సమాజ నిర్మాణానికి కీలక సాధనమని అన్నారు. దేశంలో ప్రజా కళాకారుల గొంతుకలను నిర్బంధించే పరిస్థితులు నెలకొన్నాయని,కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందని విమర్శించారు.ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, విదేశీ నల్లధనం తిరిగి తెచ్చి ప్రతి పౌరుడి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తామన్న వాగ్దానం బేటీ బచావో బేటీ పడావో రైతు సంక్షేమం ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ వంటి అనేక హామీలు అమలు కాలేదని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని లౌకిక విధానాలు,ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, ప్రశ్నించే స్వరాలను అణచివేస్తున్నారని ఆరోపించారు.కళ కళకోసం కాదు ప్రజల కోసం అనే మహత్తర లక్ష్యంతో రామారావు తన జీవితాన్ని ప్రజా ఉద్యమాలకు అంకితం చేశారని ఆయన గుర్తుచేశారు.సూరిబాబు మాట్లాడుతూ,పీడితుల పక్షాన నిలిచి ప్రజా కళల పరిరక్షణ కోసం అరుణోదయ కృషి కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబు, రాముడు,నాగరాజు, రామకృష్ణ,పగుల్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వాహనాల పాత భాగాలకు బహిరంగ వేలం

**- మే 7న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహణ -ఆసక్తి గల బిడ్డర్లకు ఆహ్వానం**



**మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):**
మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు వాహనాలకు చెందిన వినియోగానికి అనర్హమైన స్పేర్ పార్ట్స్, టైర్లు, బ్యాటరీలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు. ఈ వేలం కార్యక్రమం మే 7న ఉదయం 11:00 గంటలకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల వ్యక్తులు, బిడ్డర్లు నిర్ణీత తేదీ, సమయానికి హాజరై వేలంలో పాల్గొనవచ్చని సూచించారు. వేలం ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహించబడుతుందని, పాల్గొనే వారు అన్ని నియమాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ తెలిపారు. వివరాల కోసం 8712659329 నంబర్‌లో ఎంటీఓ నగేశ్‌ను సంప్రదించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

# దేశమంతా ప్రధాన మోడీ చరిష్మా

**బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు కురువ చిన్న మల్లయ్య**



**చిన్నంబావి ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)**
దేశంలో ఏ ఎన్నికలు వచ్చిన బిజెపికే అనుకూలమని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని అన్ని రాష్ట్రాల ప్రజలు బలపరుస్తున్నారని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు కురువ చిన్న మల్లయ్య పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బిజెపికి ఓటు వేసిన ఆయా రాష్ట్రాల ప్రజల కు ధన్యవాదాలు తెలియజేశారు 100 సంవత్సరాల చరిత్ర గల కమ్యూనిస్టు కంచుకోటలో సైతం బిజెపి జెండా ఎగురవేసింది ఆయన గుర్తు చేశారు పశ్చిమబెంగాల్లో 1977 నుండి 2011 వరకు సాగిన కమ్యూనిస్టుల దురాగత పాలనను అంతం చేస్తూ టీఎంసీ అధినేత మమతా బెనర్జీ అధికారంలోకి రావడం అప్పట్లో సంతోషకరమైన గత 15 ఏళ్లుగా టిఎంసి పాలనలో బెంగాల్ అధోగతి పోలవరం దురదృష్టకరమని అందుకే బెంగాల్ ప్రజలు బిజెపికి స్పష్టమైన మెజార్టీ ఇచ్చారని కురువ చిన్న మల్లయ్య ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ వామపక్షాలు టి ఎం సి పార్టీలకు ఈ దేశం లో మరో 30 ఏళ్ల వరకు అవకాశం లేదని జోస్యం చెప్పారు దేశం కోసం ధర్మం కోసం ఉగ్రవాదాన్ని అణిచివేస్తూ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం వల్లే ఈ దేశ సురక్షితంగా ఉందని కొనియాడారు గత తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తప్పుడు హామీలకు తెలంగాణ ప్రజలు మోసపోయారని రాబోయే 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గల్లంతవుతుందని చరిస్మా దేశమంతా మార్మోవుతుందని ధీమా వ్యక్తం చేశారు 2029 తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రావడం ఖాయమని ఆశ బాగా వ్యక్తం చేశారు

# కేటి దొడ్డిలో పామాయిల్ తోట దగ్ధం

**లక్షలలో ఆస్తినష్టం**

**కేటిదొడ్డి మే 05(ప్రజా జ్యోతి):**కే
టిదొడ్డి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు పామాయిల్ తోటకు నిప్పంటుకుని సుమారు 750 ఫామాయిల్ చెట్లు దగ్ధమయ్యాయి.గ్రామానికి చెందిన యుగేంధర్ గౌడ్,చిన్న రాముల గౌడ్ అనే రైతులు ఎనిమిది ఎకరాలలో పామాయిల్ సాగు చేస్తున్నారు.పంట చేతికొచ్చే సమయంలో మంగళవారం మద్యాహ్నం పామాయిల్ తోటకు ప్రమాదవశాత్తు నిప్పంటుకున్నాయి.రైతులు,కుటుంబ సభ్యులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే చెట్లకు మంటలు వ్యాపించి భారీ నష్టం జరిగింది.ప్రమాదవశాత్తు జరిగిందా?షార్ట్ సర్క్యూట్ తో మంటలు వ్యాపించాయ అనే కోణంలో అధికారులు విచారిస్తున్నారు.పామాయిల్ తోట దగ్ధం కావడంతో స్థానిక రైతులు లబోదిబోమంటున్నారు.మొక్కలకు నీటి సౌకర్యం కల్పించేందుకు డ్రిప్ ఏర్పాటు చేసుకోవడానికి సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చు అయిందని,డ్రిప్పు పైపులు సైతం కాలిబూడిదయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారు కోరారు.అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకవచ్చారు.ప్రమాద స్థలాన్ని కేటిదొడ్డి ఎస్ఐ శ్రీనివాసులు,పామ్ కంపెనీ సిబ్బంది పరిశీలించారు.ఈ సంఘటనలో సూమారు రూ.మూడు లక్షలు విలువ చేసే డ్రిప్పు పైపులు,ఎనిమిది లక్ష పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు.



# వరి కొనుగోలు కేంద్రాలలో అవకతవకలను అరికట్టాలి

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన సీపీఎం నేతలు

**నారాయణపేట ప్రతినిధి మే 05 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లాలో వరి కొనుగోలు కేంద్రాలలో జరుగుతున్న అవకతకాలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి సిపిఎం జిల్లా నాయకులు గోపాల్ , బండమీది బలరాం జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రియాంకకు వినతి పత్రం అందజేశారు .అరుగాలం కష్టపడి పంట పండించి కొనుగోలు కేంద్రాల తెచ్చిన రైతుకు వెనక దగా ముందుగా అన్న విధంగా మారిందని కలెక్టర్ దృష్టికి నాయకులు తీసుకొని వచ్చారు . రెండు మూడు రోజులుగా నారాయణపేట జిల్లాలో సింగారం గేట్ ,తీలేరు ,అప్పక్‌పల్లి ,దామరగిద్ద మండలంలో మల్రెడ్డిపల్లి, ముంకన్‌పల్లి, కానుకూర్తి కొనుగోలు కేంద్రాలలో సిపిఎం నాయకులు పరిశీలించిన అంశాలను సమస్యలను కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వచ్చారు .నారాయణపేట జిల్లా కేంద్రం కూతపెట్టు ధూరంలో ఉన్న సింగారం గేట్ దగ్గర సింగిల్ విండో కోపరేటివ్ కొనుగోలు కేంద్రంలో రైతును నిలూవు దోపిడి చేస్తున్న విషయం కలెక్టర్ గారికి తెలిపారు పరిస్థితులు మా దృష్టికి వచ్చాయని తెలిపారు రైతు దగ్గర పంట తీసుకొని కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తూకం చేసిన తర్వాత మళ్లీ రైస్ మిల్లర్లు కూడా తూకం చేసుకుంటున్నారని దీనివల్ల రెండుసార్లు తూకం జరుగుతున్నదని రెండుసార్లు కూడా కిలోనరా చొప్పున మూడు కిలోలు రైతు నుండి తీసుకుంటున్నారని తెలియజేశారు అట్లానే సంచికి ?10 చొప్పున అమాలి రైతు నుండి వసూలు చేస్తున్నారన్నారు లారీ సప్లై చేసే కాంట్రాక్టర్లు



సమయానికి లారీ రాకపోవడం కారణంగా రెండు మూడు రోజులపాటు ధాన్యం సంరక్షణ రైతే బాధ్యత వహించాల్సిన పరిస్థితి వస్తుందని అందుకు రాత్రి పగలు కొనుగోలు కేంద్రం దగ్గర ఉండాల్సి వస్తున్నది. కొనుగోలు కేంద్రాలలో నీడ నీళ్లు తదితర కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.

కొనుగోలు నిర్వాహకులపై రైస్ మిల్లు యజమానుల ప్రభావం ఉన్నదన్నారు.

రైతు నష్టపోకుండా కఠినమని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.అంతకు ముందు కలెక్టర్ గారికి పూల మొక్క అందించి స్వాగతం పలికారు కలెక్టర్ కలిసి వినతిపత్రం ఇచ్చిన వారిలో సిపిఎం నాయకులు బి జోషి బొమ్మను పాడు బలరాం మరికల్ మల్లన్న తదితరులు ఉన్నారు

# ఆశా వర్కర్ల రెండు నెలల పారితోషికాలు వెంటనే చెల్లించాలి



**నారాయణపేట ప్రతినిధి మే 05 ప్రజా జ్యోతి**

నారాయణపేట పట్టణం, కోటకొండ పి.హెచ్.సి వైద్యాధికారులకూ గార్లకు గవినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఆశా వర్కర్ల సమస్యలపై తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లావ్యాప్తంగా అన్నీ పి హెచ్ సి ల్లో మెడికల్ అధికార్లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం నారాయణపేట జిల్లా కేంద్రం లో పి.పి.యూనిట్ లో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి మిస్కిన్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు మార్చి, ఏప్రిల్ రెండు నెలల పారితోషకాలు ఇప్పటివరకు రాలేదు. రెండు నెలల పారితోషకాలు రాక ఆశా వర్కర్లు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆశల ఆర్థిక ఇబ్బందులను రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని వెంటనే రెండు నెలల పరి తోషకాలు చెల్లించాలని. ప్రతి నెల 1 వ తేదీన వచ్చే విధంగా చూడాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాల నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికులున్నారు. నేటికీ వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం ఫిక్స్డ్ వేతనం కూడా ఇప్పటివరకు ప్రభుత్వం నిర్ణయం చేయలేదు. ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 25 అక్టోబర్ 9 వరకు 15 రోజులు రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల నిర్వాదిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ఆశ వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది. అయినా నేటికీ వేతనాలు పెంచలేదు. 50 లక్షలు ఇన్సూరెన్స్, 50వేల మట్టి ఖర్చులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చి నా ఇంకా అమలు చేయడం లేదు. పి. ఆర్. సి. ఏరియర్స్, లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయి. తక్షణమే పై సమస్యలు పరిశీలించి ఈ క్రింది డిమాండ్స్ ను పరిష్కరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము.

డిమాండ్స్:- (1) మార్చ్ ఏప్రిల్ రెండు నెలల పరి తోషకులు వెంటనే చెల్లించాలి.

(2) ప్రతినెల 1వ తేదీ ఆశ వర్కర్ల పరి తోషకాలు చెల్లించాలి.

( 3 ) ఆశా వర్కర్లకు రూ. 18000/- లా ఫిక్స్డ్ వేతనం నిర్ణయించాలి.

( 4 ) ఆశలకు కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1500/- ల పరి తోషకాలను వెంటనే అమలు చేయాలి.

(5 ) 2021 జులై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పి. ఆర్. సి. ఏరియర్స్ వెంటనే చెల్లించాలి.

( 6) 2022 నుండి 2025 వరకు నాలుగు సంవత్సరాల లెప్రసీ సర్వే, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ పెండింగ్ డబ్బులు చెల్లించాలి.

( 7 ) ఎగ్జామ్ డ్యూటీలకు అదనపరితోషకాన్ని ప్రభుత్వం నిర్ణయించాలి.

( 8 ) గతంలో ఇచ్చిన ఆమె ప్రకారం 50 లక్షల ఇన్సూరెన్స్, 50,000 మట్టి ఖర్చులకు వెంటనే జీవోలు ఇవ్వాలి.

(9 ) పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలి.

( 10 ) ఏ.ఎన్.ఎం, జి.ఎన్. ఎం. ట్రైనింగ్ పూర్తిచేసిన ఆశా వర్కర్లకు ప్రమోషన్స్ సౌకర్యము వెంటనే నిర్ణయించాలి.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, హైమావతి,లక్ష్మి,నర్మధ, రాధిక, అంజమ్మ, కృష్ణవేణి, నిర్మల రాధిక, కవిత తదితరులు పాల్గొన్నారు.




# మద్దూరు సీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్





**నారాయణపేట ప్రతినిధి మే 05 ప్రజా జ్యోతి**

మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్. ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రిసెప్షన్ , గైనిక్, పీడియాట్రిక్, ల్యాబ్, మేల్ వార్డ్, ఫార్మాసిస్ట్, ఆపరేషన్ థియేటర్, ఇంజెక్షన్ గది, జనరల్ వార్డులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగుల బంధువులతో మాట్లాడి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. చిన్నారుల వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు. మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రం ఒక మోడల్ కేంద్రంగా ఉండాలని, అందుకు అవసరమైన వసతి,సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆస్పత్రిలో ఆర్థోపెడిక్, ఈఎన్ టీ వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వైద్యులతో మాట్లాడి విభాగాల వారీగా రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారని వాకబు చేశారు. ఆస్పత్రి ప్రహరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల సమన్వకర్త డాక్టర్ మల్లికార్జున్, ఆర్.ఎంవో పావని, పీఆర్ ఏ ఈ పాల్గొన్నారు.



# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గోపాల్ దీన్నే గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత

**విపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్**

మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో ఐకెపి మహిళా సమైక్య ఆధ్వర్యంలో మంగళవారం రోజు వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ దొడ్ల కవిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం కరెక్ట్ గా ఉన్న వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని, గన్ని బ్యాగులు, లారీలు కొలత లేకుండా చూడాలని, డాటా ఎంట్రీ పగటిబందిగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాటులు జరగకుండా సరైన పద్ధతిలో వరి కొనుగోలు కేంద్రం నిర్వహించాలని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి బాల్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ వెంకటయ్య,మాజీ సర్పంచ్ కురుమయ్య మాజీ ఉపసర్పంచ్ కురుమయ్య, ఐకెపి సీసీ లు కాశీనాథం, నాగరాజు, మహిళా సమైక్య అధ్యక్షురాలు శివ లీల, సమైక్య గ్రామ కమిటీ సభ్యులు, అమాలి నాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్తు లో బీజేపీ రావడం ఖాయం

**గాదిర్యాల్ ల్ లో బీజేపీ నాయకుల సంబరాలు**

మహమ్మదాబాద్ మే 5(ప్రజాజ్యోతి ) మూడు రాష్ట్రల్లో బీజేపీ విజయ డంకా మోగడం తో మంగళవారం గాదిర్యాల్ లో బీజేపీ నాయకులు బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణా లో బీజేపీ రావడం ఖాయం అని అన్నారు.కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు లబ్ది జరుగోతోందని అన్నారు. ప్రపంచ దేశాలు సైతం భారత్ వైవు చేసేలా దేశాన్ని అభివృద్ధి పథం లో నడిపిస్తున్న మన ప్రధాన మంత్రి మోడీ అని అందుకే ప్రపంచదేశాలు సైతం ప్రధాన మంత్రిని గౌరవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో ముచ్చర్ల సురేష్ గుప్తా, చౌదరి శ్రీనివాస్, సాయిలు మల్లప్ప, అంజి శివ తదితరులు పాల్గొన్నారు

## మార్కెట్ పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి

### – నాణ్యతకు ప్రాధాన్యతతో గడువులో పూర్తి చేయాలని సూచన

**మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):**
మహబూబ్‌నగర్ నగరంలో నిర్మాణంలో ఉన్న వెజ్ ౘ నాన్ వెజ్ మార్కెట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలు, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన, పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్ణీత గడువులోగా నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు సమకూరేలా మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కార్పొరేటర్ చిన్న, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి,



మోయిజ్, ఇమ్రాన్, నగర కార్పొరేషన్ కమిషనర్ రామాంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలపై టీఎస్ఎస్ ఆగ్రహం

### -- "దూషణలు కాదు, దృఢ లక్ష్యాలే మా బలం'
### – అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్... పారదర్శక చర్చకు సవాల్

**మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):**
జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ ఎస్) నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జిల్లా నాయకుడు మెట్టుకాడి ప్రభాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే వ్యాఖ్యలు అవివేకపూరితంగా, బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ రాజకీయ పార్టీ స్థాపించే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును ప్రశ్నించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. మహిళా నాయకురాలు కల్వకుంట్ల కవితపై చేసిన వ్యాఖ్యలు అనుచితమని, అవి మహిళల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులను అవమానించేలా చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, ఈ నేల కోసం పోరాడిన వారిని కించపరచడం తగదని అన్నారు. రాజకీయాల్లో విభేదాలు సహజమైనవే అయినప్పటికీ, వ్యక్తిగత విమర్శలు నివారించాలని సూచించారు. ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఇక తెలంగాణ రక్షణ సేన తరఫున స్పందించిన ప్రభాకర్ ముదిరాజ్, "దూషణలతో కాదు... దృఢమైన లక్ష్యాలతో ముందుకెళ్తాం" అని స్పష్టం చేశారు. అసభ్య పదజాలం రాజకీయ దౌర్బల్యానికి నిదర్శనమని, తమపై జరుగుతున్న విమర్శలు భయానికి సంకేతమని అన్నారు. పదేళ్ల పాలనపై ప్రశ్నలు ఉంటే సమాధానాలకు సిద్ధంగా ఉన్నామని, కానీ ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సహా అన్ని అంశాలపై పారదర్శక చర్చకు సిద్ధమని, ప్రజల ముందే నిజాలు వెలుగులోకి రావాలని కోరారు.



తెలంగాణ రక్షణ సేన ప్రజల హక్కుల పరిరక్షణ, లోపాల సవరణ లక్ష్యంగా ఏర్పడిన పార్టీ అని, ప్రజలను దోచుకోవడమే లక్ష్యమని చేసే ఆరోపణలు పూర్తిగా నిరాధారమని తెలిపారు. ప్రజల నమ్మకమే తమ బలం అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో సంస్కారం అవసరమని సూచిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. వ్యక్తిగత విమర్శలతో రాజకీయాలను దిగజార్చవద్దని హెచ్చరించారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారం బిజెపిదే

### కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్

**నారాయణపేట ప్రతినిధి మే 05 (ప్రజాజ్యోతి)**



దేశంలో విభజన వాదులకు 5: దేశంలో నిన్న వెలువడిన 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మూడు రాష్ట్రాల ప్రజలు బిజెపి కి అఖండ విజయాన్ని అందించారని దాంతో రాను న్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం ఖాయమని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ప్రధానంగా దేశ విభజన కుట్రదారులను 5 రాష్ట్రాల్లో ప్రజలు మట్టి కరిపించారనిఅన్నారు. విభజన వాదంతో పాటు మహిళాబిల్లు,నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకించి సనాతన ధర్మా న్ని బొంద పెడతామన్న పార్టీలను ఆయా రాష్ట్రాల ప్రజలు ఓడించి గట్టి బుద్ధి చెప్పారని అన్నారు.అలాగే అధికారంలో ఉన్న ఒక్క కేరళ లోనూ కమ్యూనిస్ట్ పార్టీ నీ ఓడించి ముక్త్ కమ్యూనిస్టు దేశంగా మార్చారని అన్నారు.ఇక మిగిలింది ముక్త్ కాంగ్రెస్సే నని అన్నారు.బిజెపిని ఎవరు అడ్డుకోలేరని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారం బీజేపీదే నని ధీమా వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాల బాలికలకు ప్రేరణగా వర్క్‌షాప్

**మహబూబ్‌నగర్, మే 5 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియంలో పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన బాలికలకు ప్రోత్సాహంగా విలేజ్ ఇన్ ప్పార్టనర్‌షిప్ (వి.ఐ.పీ) ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్ మహబూబ్‌నగర్ పట్టణంలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ మాట్లాడుతూ...సామాన్య కుటు-ంబాల నుంచి వచ్చిన బాలికలు సాధించిన విజయాలు ఆదర్శప్రాయమని అభినందించారు. విద్యార్థినులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగి, ఎంచుకున్న రంగంలో అంకితభావంతో కృషి చేయాలని సూచి ంచారు. అమ్మాయిలు సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని తమ సామర్థ్యంపై నమ్మకం పెంచుకోవాలని ప్రేరే పంచారు.వర్క్‌షాప్ ద్వారా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన కుటు-ంబాల బాలికలకు విద్యా మార్గ దర్శకం, వ్యక్తిత్వ వికాసం, కెరీర్ అవగాహన, మానసిక ధైర్యం పెంపొందించే శిక్షణలు అందిస్తున్నట్లు- నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.ఐ.పీ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. నాగేంద్ర స్వామి, సభ్యులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. జిల్లా పోలీసు శాఖ తరఫున వి.ఐ.పీ ఫౌండేషన్ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇది మరింత మంది బాలికలకు మార్గదర్శకంగా నిలుస్తుందని ఎస్పీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పశువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు

### – శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ లేదని డీఎస్పీ వెంకటేశ్వర్లు హెచ్చరిక

**మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):**
జిల్లాలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బజరంగ్ దళ్, గోసంరక్షణ సమితి, విహెచ్పి సభ్యులతో సమావేశం నిర్వహించి, పశువుల అక్రమ రవాణా నిరోధంపై చట్టపరమైన నిబంధనలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పశువులను అక్రమంగా రవాణా చేయడం శిక్షార్హమైన నేరమని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. గోసంరక్షణ పేరుతో ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలను నమ్మకూడదని, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో సామాజిక సామరస్యాన్ని కాపాడడంలో పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్యతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

21



## జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ప్రభుత్వం

### – అనారోగ్యంతో బాధపడుతున్న, మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు సహాయం

**మహబూబ్‌నగర్, మే 5 (ప్రజా జ్యోతి బ్యూరో):**
జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పాలమూరు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న నమస్తే తెలంగాణ సీనియర్ జర్నలిస్టు దయాకర్‌కు, అలాగే విధి నిర్వహణలో మరణించిన సీనియర్ జర్నలిస్టు దాసరి నర్సింహులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఇద్దరు జర్నలిస్టుల కుటుంబాలకు పదివేల రూపాయల చొప్పున చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత ఓపీ సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

